# పటాన్‌చెరులో బోల్ భంకావడి యాత్ర

- ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్ చెరు, ఆగష్టు 11 (సిరి న్యూస్)** : భం భం భోలే... హర హర మహాదేవ!" శ్రావణ మాస సోమవారం పురస్కరించుకుని పటాన్ చెరు జిహెచ్ఎంసి పరిధి అల్విన్ కాలనీ లోని ఒడిశా వాసుల ఆధ్వర్యంలో ఈ రోజు బోల్ భం కావడి యాత్ర నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఉత్సాహానికి నాంది పలికింది. ఈ యాత్ర ఇంద్రేశం గ్రామ శివాలయం నుండి ఘంటానాదాలు, డప్పుల ఘోష, శంఖధ్వనుల మధ్య భజనల మధుర స్వరాలతో ప్రారంభమైంది. గంగాజలంతో నింపిన కావడిని భుజాన మోసుకున్న భక్తులు పాదయాత్రగా అల్విన్ కాలనీ శివాలయం చేరుకున్నారు. మార్గమంతా "భం భం భోలే... హర హర మహాదేవ! శంభో శంకర!" అంటూ శివుని నామస్మరణతో గగనం మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీ ఆర్ ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు అనేది మినీ ఇండియా అని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో జీవిస్తున్నారన్నారు. ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఇలాంటి యాత్రలు పవిత్రతకు ప్రతీకలుగా నిలుస్తయన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అలాగే, ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయం సేవకులు, యువతకు మాధిరి ప్రిథ్వీరాజ్ అభినందనలు తెలియజేస్తూ, భక్తులకు శ్రావణ మాస శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కండేయ గుడి నిర్మాణదాతలకు సత్కారం



**నారాయణఖేడ్ ఆగస్టు 11 (సిరి న్యూస్):** ఖేడ్, పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ నిర్మాణం నుండి సహకరించిన నారాయణి మెగా షాపింగ్ మాల్ ఓనర్స్ చిప్ప అనంతం,బ్రదర్స్ ని ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం గజమాలతో సత్కరించారు. శ్రావణమాసం మూడవ సోమవారం ఉదయం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, మహా హారతి, పుష్పాభిషేకం, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణ తదితర కార్యక్రమాల్ని చిప్ప సరిత విట్టల్ దంపతులు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు నారాయణి మెగా షాపింగ్ మాల్ చిప్ప అనంతం అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, శ్రీ భక్త మార్కండేయ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి




**నారాయణఖేడ్ ఆగస్టు 11 (సిరి న్యూస్) :** ఖేడ్,పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి మాట్లాడుతూ.. 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఆవిర్భవించి భారతదేశ స్వతంత్రం కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆవిర్భావించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. "చదువుతూ పోరాడు చదువుకై పోరాడు" అనే నినాదంతో విద్యారంగ సమస్యల కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నాటినుండి నేటి వరకు విద్యార్థి ఉద్యమాలకు పురుడు పోస్తూ ప్రభుత్వ విద్యారంగా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తున్న ఘనత ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. దేశంలో రానున్న రోజుల్లో విద్యారంగం భ్రష్టు పట్టే ప్రమాదంలో ఉందని విద్యార్థులంతా ఏకదాటిపై వచ్చి విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల నుండి విద్యను రక్షించి పేదవారికి విద్యను అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో కామన్ విద్య విధానాన్ని అమలు చేయాలన్నా రు. జిడిపిలో విద్యారంగానికి 10% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా 30% నిధులు విద్యకు కేటా యించి విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా 90 వసంతాల సందర్భంగా ఈనెల 12 నుండి 30వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, ఇసాక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి శాపం అధికారుల నిర్లక్ష్యం

**చిన్నశంకరంపేట ఆగష్టు 11 (సిరి న్యూస్) :** మండలంలోని శాలిపేట గ్రామానికి చెందిన నర్రా బాబు ప్రజా పాలన అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకోగా అధికారులు ఆ వివరాలను కంప్యూటర్ లో నమోదు చేయకుండా మర్చిపోయారని బాధితుడు పేర్కొన్నారు. పదిహేను నెలల నుండి మండల పరిషత్ కార్యాలయానికి తిరుగుతున్న కూడా అధికారుల నుండి సరైన సమాధానం రావడం లేదని వాపోయారు దీంతో బాధితుడికి ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలు గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ బిల్లు తదితర వంటివి ఏమి అందడం లేదని వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని సంక్షేమ పథకాలు అందేవిదంగా చూడాలని కోరారు.



# కారు బైక్ ఢీ

- డ్రైవర్ అప్రమత్తతో పిల్లలకు తప్పిన ప్రమాదం



**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 11 (సిరి న్యూస్):** సడన్ గా వచ్చిన బైక్ ను తప్పించే క్రమంలో కారు ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మెదక్ మండలం పాతూరు గ్రామ శివారులో జరిగింది. స్థానికుల కథనం మేరకు హవేలీ ఘనపూర్ కు చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సు విద్యార్థులను తీసుకురావడానికి వెళ్లి రామాయంపేట నుంచి హవెలి ఘనపూర్ వస్తుంది. మెదక్ వైపు నుండి వెళ్తున్న కారు, పాతూర్ కు చెందిన అనిల్ బైకుతో సడన్గా రోడ్ ఎక్కడంతో బైకును ఢీ కొట్టిన కారు దానిని తప్పించే ప్రయత్నంలో స్కూల్ బస్సును ఢీ కొట్టింది. ఒక్కసారిగా విద్యార్థులు ఉన్న బస్సును కారు ఢీకొట్టడంతో సీట్లలో ఉన్న



విద్యార్థులు ముందుకు కదలడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బైక్ పై వెళ్తున్న పాతూరు గ్రామానికి చెందిన అనిల్ కాలికి తీవ్ర గాయమైనట్లు తెలిపారు.అనిల్ ను వెంటనే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కారు బైక్ ను తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. బస్ డ్రైవర్ అప్రమత్తంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ఇటుక ట్రాక్టర్ బోల్తా

**నర్సాపూర్ ఆగస్టు 11 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 6 వార్డు లో ప్రమాదం జరిగింది దారి బాగా లేక ఇటుక లోడు తో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడడం తో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేవు ఈ రోడ్డు బాగాలేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు నర్సాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ రోడ్డును వేయించ గలరని కాలనీవాసులు కోరుచున్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.